రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మైసమ్మతల్లి అందరినీ చల్లంగ చూడు : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**నందిగామ, మే 3, ప్రభాతవార్త:** కొలిచే భక్తులకు కొంగుబంగారమై అశేష భక్తజనావళిని విశేషంగా ఆకట్టుకుంటున్న బూర్జుగడ్డ మైసమ్మతల్లి పూజల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. నందిగామ మండలం ఈదులపల్లిలో నూతనంగా నిర్మించిన మైసమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధ లతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ మైసమ్మతల్లి దివెనలు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం శివశంకర్ తాజామాజీ సర్పంచ్ స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఈదులపల్లిలో మైసమ్మ తల్లి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తదితరులు

## ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్డీఓ శ్రీనివాస్

**కొడంగల్,మే 3ప్రభాతవార్త** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో కొనసాగు తున్న ఉపాధి పనులను డీఆర్డీఓ శ్రీనివాస్ పరిశీలించారు. శుక్రవారం ఎంపీడీఓ ఉషశ్రీ, ఏపీఓ రాములుతో కలిసి ఉపాధి పనులను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతు ఉపాధి కూలీలకు రూ. 300 వేతనం వచ్చే విధంగా ఉదయం నుంచి మధ్యాహ్నం 12గంటలలోపు ఇళ్ళకు వెళ్ళాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టేంట్ మహేశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టేంట్ వెంకటయ్యలతో పాటు ఉపాధి కూలీలు ఉన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీఓ శ్రీనివాస్

## జిల్లాలో నేటి నుండి పోలీసు యాక్ట్ అమలు : ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నేటి నుండి మే 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. కావున పోలీసులు అధికారులు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు ,ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్‌లు సభలు, సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగే ఏ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలిసు వారికి సహకరించాలని, అనుమతులు లేకుండాపై చర్యలకు పాల్పడిన ,చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఎన్నికల్లో పీఓ,ఏపీఓలే కీలక పాత్ర

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

**కొడంగల్,మే 3ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు)పీఓ)సహయ ప్రిసైడింగ్ అధికారు (ఏపీఓ)ల పాత్ర కీలకమని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నిర్వహణపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న మూడవ రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకొని నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ మండలాల తహశీల్దార్‌లు, డిప్యూటీ తహశీల్దార్ సురేష్, పీఓ, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్ గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటి ఎన్నిక


రాయిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటి సభ్యులు

**మేడ్చల్, మే 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటిని శుక్రవారం ఆ పార్టీ మండల అధ్య క్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటి అధ్యక్షుడుగా ఉత్తన్నగారి శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, నాయ కులు శ్రీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, మహేందర్, ఎండీ సలీం, సూర రవి, రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వంశీ శ్రీనివాస్, మహేందర్, గోవర్ధ న్‌రెడ్డి, శ్రవణ్ గౌడ్, సాయినాథ్‌రెడ్డి, అంతిరెడ్డి, రాం రెడ్డి, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 5న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**షాబాద్, మే 3, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని వెలగపూడి విమలావతి శ్రీసరస్వతి శిశుమందిర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ.... ఈకార్యక్రమానికి శ్రీసరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం నుండి దక్షిణ మధ్య క్షేత్ర ప్రముఖ్ లింగం సుధాకర్‌రెడ్డి, పాఠశాల దోనర్ వెలగపూడి సుధాకర్‌రావు హాజరవుతున్నారన్నారు. గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నాలని తెలిపారు.

## బిజెపిలో చేరిన సైదోనిగడ్డ తండా బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

**మేడ్చల్, మే 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తం డాకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బిజెపిలో తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి నాయకుడు నారెడ్డి నందారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నర్సింహరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్ ఆధ్వ ర్యంలో పలువురు బిజెపిలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన తండా మాజీ సర్పం చ్ బానోత్ సుజాత కిషన్ నాయక్, మాజీ ఎంపిటిసిలు కిషన్ నాయక్, విజయ్ చందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్యాంలాల్, మాజీ వార్డు సభ్యురాలు కమల, నాయకులు రాజు నాయక్, శంకర్, శ్రీనివాస్, రాజేందర్, ధరావత్ విఠల్, రత్న, ప్రభాకర్, రవీందర్, లక్ష్మణ్, భిక్షప తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బిజెపిలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న నందారెడ్డి

## ఘనంగా శ్రీచీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


గర్భాలయంలో లక్ష్మీనృసింహ్మాస్వామి

**కీసర, మే 3, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన శ్రీచీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం స్వామి వారికి ఉత్సవ ప్రారంభస్నపనమంతో ప్రారంభమయ్యాయి. ఈ నెల 6వ తేదీ సోమవారం వరకు జరుగనున్న షోడశ 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్‌లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఇంటి నుండి చీర్యాల గ్రామంలో ఊరేగింపుగా స్వామి వారి గ్రామోత్సవం (ఊరేగింపు సేవ) జరిగి దేవాలయానికి చేరుకుంటారని తెలిపారు. చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి వారిని దర్శించుకుని తలచుకుంటే ఏదైనా కోరిక నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఈ సారి బ్రహ్మోత్సవాలకు పులువురు మంత్రులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని ఆలయ చైర్మన్ తెలిపారు. 4వ తేదీ శనివారం ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు బాలభోగము, స్వామి వారికి కలశ అభిషేకం, 9 నుండి 12 గంటల వరకు విష్వక్సేన పూజ పుణ్యాహవచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మధ్నాహ్ని కారాధన, మహనివేదన, శాత్తుమర్రై తీర్థ ప్రసాద వినియోగ ము, సాయంత్రం 6 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, సాయమారాధన, దివ్య ప్రబంధ పారాయణం, సాయంత్రం 7.30 నిమిషాలకు యజ్ఞ పూజా కార్యక్రమాలు, నిత్య పుర్ణాహుతి, ఆరాధన, దివ్య ప్రబంధ పారాయణం, నివేదన, మంత్రపుష్పం శాత్తుముర్రై, మంగళా శాసనం, తీర్థప్రసాద గోష్టి, ఉదయం, సాయంత్రం శ్రీ సుదర్శన నారసింహ యాగం (హోమం) ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. 5వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు నిత్యవిధి కార్యక్రమాలు, నవకలశ అభిషేకం, నిత్య పూర్ణాహు తి, ఉదయం 10 గంటలకు చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి తిరుకళ్యాణ మహోత్సవం, నివేదన, శాత్తుముర్రై, మంగళా శాసనం, తీరద ప్రసాద గోష్టి, ఉదయం, సాయంత్రం శ్రీసుదర్శన నారసింహ యాగం (హోమం) ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు.

6వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల నుండి నిత్య పూజా కార్యక్రమాలు, యజ్ఞ కార్యక్రమాలు, మహపూర్ణాహుతి, శత ఘటాభిషేకం, అలంకరణ, పంచహారతులు, నివేదన శాత్తుముర్రై, చక్రస్నానం, తీర్థప్రసాద గోష్టి, సాయంత్రం 5.30 నిమిషాలకు సామూహిక శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, సాయమారాధన, ఋుత్విక్ సన్మానం, యాజమాన్య ఆశీర్వ చనం, నివేదన, శాత్తుముర్రై, మంగళా శాసనం, తీర్థ ప్రసాద గోష్టి, స్వామి వా రి పల్లకి సేవ, పవళింపు సేవ కార్యక్రమం పరిసమాప్తి తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించనున్నారు.

### బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చీర్యాల శ్రీలక్ష్మీనృసింహ్మాస్వామి షోడశ 16వ వార్షికో త్సవ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీ హరిగౌడ్‌లు తెలిపారు. ఈ సారి బ్రహ్మోత్సవాలు వేసవి కాలం సెలవు దినాల్లో రావడంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల అధికంగా ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, సోలీస్ ఐ కేర్ వారి ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ, ముషీరాబాద్ కేర్ హస్పిటల్ వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, పార్కింగ్ సదుపాయం, ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగు నాలుగు రోజులు లక్ష్మీనృసింహ్మాస్వామి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.


స్వామి వారి ఆలయం ముందు స్వాగత ద్వారాలు


స్వామి వారి కళ్యాణానికి చలువ పందిళ్లు వేసిన దృశ్యం

## ఆబ్కారీ శాఖకు అంతా మామూలే..!

### మార్కెట్ ధరపై 40 నుండి 50 రూపాయల దోపిడీ

### అక్రమ మద్యం విక్రయాలపై దృష్టి పెట్టని ఆబ్కారీ అధికారులు

**బషీరాబాద్, మే 3,ప్రభాతవార్త:** గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్ముతుంటే ఆబ్కారీ శాఖ మాత్రం చోద్యం చూస్తుందని పలువురు పేర్కొన్నారు. బషీరా బాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పలువురు ఫిర్యాదు చేసిన అధికారులు తనిఖీలకు జంకుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన సంఘటన మండల పరిధిలోని ఎక్మాయి గ్రామంలో ప్రధాన రోడ్డుకు పక్కనే ఉన్న రేకుల డబ్బాలో మద్యం విచ్చలవిడిగా అమ్ముటమే కాకుండా. మార్కెట్ ధరపై 40రూ నుండి 50 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇలా అధికంగా ఎందుకు తీసుకుంటున్నారు అని ఓ వ్యక్తి ప్రశ్నించగా విస్తు పోయే నిజాలు బయటపడ్డాయి. అక్రమంగా మద్యం అమ్మాలంటే అధికారులకు నెలనెలకు మామూళ్లు ఇవ్వాల్సి వస్తుందని అందుకే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు లంచాలు తీసుకొని కార్యాలయాలకే పరిమితమవుతున్నారని తెలుస్తుంది. బషీరాబాద్ మండలం వికారాబాద్ జిల్లాకు మారుమూలాన ఉండటంతో ఇక్కడ జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో స్థానిక అధికారుల అక్రమాలకు హద్దు అదుపు లు లేకుండా పోతున్నట్లు విమర్శలు లేకపోలేవు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో మద్యం విక్రయాలపై అధికారులు ఆంక్షలు విధించకపోవటం గమనర్హం. డబ్బులు, మద్యం సరఫరాపై నిఘా పెట్టాలని ఈసి నిబంధనలు విధించినప్పటికీ మండల స్థాయి అధికారులు అవేవీ పట్టించుకోకుండా అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.



### ఎవరికి నష్టం...?

గ్రామాలలో అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు దృష్టి పెట్టకపోతే యువత చెడు వ్యసనాలకు గురి అవుతుందని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ఓ పాఠశాలకు చెందిన కొంత మంది (పదవ తరగతి చదువుతున్న) విద్యార్థులు మద్యం సేవిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఆబ్కారీ శాఖ నిర్లక్ష్యంతో విద్యార్థుల జీవితాలు సైతం నాశనం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో అక్రమ మద్యం విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### దుకాణం నిర్వాహకుడు

మండల పరిధిలోని నవాంద్గీ గ్రామానికి చెందిన ఓ దుకాణం దారుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మా గ్రామంలో ముఖ్యంగా యువకులు,( ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ) విద్యార్థులు చాలా రోజుల నుండి దూమపానం, మద్యపానానికి వ్యసనమైనట్లు తెలిపారు. పాఠశాల ముగించుకొని ఇంటి బాట పట్టిన కొంతమంది విద్యార్థులు తన దుకాణంలో సిగరెట్లు కొని తాగుతున్నట్ల తెలిపాడు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బంధీగా నిర్వహించాలి

### కలెక్టర్ ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఆదేశాలు


హోలీమేరీ కాలేజీలో స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్

**కీసర, మే3, ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బోగారంలోని హోలీమేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులందరూ వినియోగించుకొనుటకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ రజిని, హసీనా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## దర్జాగా అధికార పార్టీ నాయకుల అక్రమాలు

### అనుమతులు లేకుండా పొలాలకు ఒండ్రు మట్టి తరలింపు

### ఫోన్ కాల్‌తో వెనుదిరిగిన ఇరిగేషన్ అధికారి

### 20 రోజుల అనుమతులు ఉన్నాయంటున్న అక్రమార్కులు

**బషీరాబాద్, మే 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నావంద్గీ పెద్ద చెరువులో గత రెండు రోజులుగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా జెసిబి సహాయంతో చెరువులో ఒండ్రు మట్టి తవ్వుతున్నారని ఇందర్చేడ్ గ్రామానికి చెందిన పలువురు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మట్టి తవ్వుతున్న పెద్ద చెరువును ఇరిగేషన్ అధికారి గురువారం సందర్శించి మట్టి తవ్వకాలను నిలిపివేయటంతో అక్రమార్కులు స్థానిక నాయకుడికి ఫోన్ ద్వారా విషయం తెలపాడు. ఆ వ్యక్తి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో ఫోన్ చేయించినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇకపై అధికారి చేసేదేమి లేక వెనుతిరిగినట్లు అక్కడే ఉన్న ఒక వ్యక్తి పేర్కొన్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండా 14 మంది (ఇందులో నాయకులు కూడా ఉన్నారు.)చెరువు మట్టి తవ్వకొని పొలాలకు వేసుకుంటున్నారు. ఇరిగేషన్ శాఖకు రావలసిన నిధులను రాకుండా మండల నాయకుడు అడ్డుకోవటం విడ్డురం. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు నాయకుల ఒత్తిళ్ళు భారంగా మారనున్నాయని చెప్పవచ్చు. ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిన నాయకులే అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


చెరువులో నుండి ఒండ్రుమట్టిని తవ్వుకుంటున్న అక్రమార్కులు.

## రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మైక్రో అబ్జర్వల కేటాయింపులు

### ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 3, ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎన్నికల నిర్వాహణలో భాగంగ మైక్రో అబ్జర్వలను ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సమక్షంలో రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరిగింది. కేటాయించిన వారికి ఈ నెల 7వ తేదీన జెఎన్‌టియు కూకట్‌పల్లిలో సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా ఆధ్వర్యంలో ట్రైనింగ్‌లు నిర్వహించటం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ విజ యేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఇఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.


మైక్రో అబ్జర్వల కేటాయింపులు ప్రక్రియ పూర్తిచేసిన ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ప్రియాంక, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

## క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగుపడుతాయి

### ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి

**కొత్తూర్, మే 3, ప్రభాతవార్త :** యువత క్రీడలతోనే స్నేహసంబంధలు మెరు గుపడుతాయని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామంలో గూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మూడు రోజులపాఉ నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయని, వారికి స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేసి క్రీడల ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డిని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని, తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడాకారులు గెలుపోటములను ఒకే విధంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, మాజీ సర ్పంచ్‌లు బ్యాగరి సత్తయ్య, కాట్నా రాజు, రవినాయక్, మాజీ ఉపస ర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధుగౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సదానం ద్, జయేందర్‌రెడ్డి, రాజు, వెంకటేశ్, శ్రీశైలం, శ్రీరాములు, రాములుగౌడ్, దయ్యాల పాండు, సలీం, మధుసూదన్‌రెడ్డి, నరేందర్, విశాల్ ఉన్నారు.


క్రీడాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే వికలాంగుల మద్దతు

### తెలంగాణ వికలాంగుల సంఘాల జెఎసి కన్వీనర్ నారా నాగేశ్వర్‌రావు



కాంగ్రెస్ పార్టీకి సంఘీభావం ప్రకటిస్తున్న జెఎసి నాయకులు

సైఫాబాద్, మే 3 ప్రభాతవార్త: వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి 13వ తేదీన జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని తెలంగాణ వికలాంగుల సంఘాల జెఎసి ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వికలాంగుల జనాభా 20 లక్షల మంది ఉన్నారని, కుటుంబ సభ్యులతో కలిపితే సుమారు 50 లక్షల ఓటు బ్యాంకు ఉందని ఒక్కొక్క నియోజక వర్గంలో 40 నుంచి 50 వేల వరకు వికలాంగుల ఓటు బ్యాంక్ ఉందని జెఎసి నాయకులు చెప్పారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి రాష్ట్ర కన్వీనర్ డా. నారా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం, సాధికారత కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక అంశాలను చేర్చడం జరిగిందన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం, బిఆర్‌ఎస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 5శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తే బిజెపి ప్రభుత్వం 4 శాతంకే పరిమితం చేసిందని, వికలాంగుల చట్టాలు అమలుకు బడ్జెట్‌లో ఏలాంటి నిధులు కేటాయించలేదని, జాతీయ స్థాయిలో వికలాంగులకు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న 9 జాతీయ సంస్థలను 4 సంస్థలకు కుదించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో వివిధ వికలాంగుల సంఘాల నాయకులు జి.గంగారాం, సుధాకర్‌వర్మ, ప్రసాద్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 9వ బ్యాచ్ ఆటవీ క్షేత్రాధికారుల ప్రవేశ శిక్షణా స్నాతకోత్సవం

జీడిమెట్ల, మే 3, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ దూలపల్లి, హైదరాబాద్ నందు 9వ బ్యాచ్ ఆటవీ క్షేత్రాధికారుల ప్రవేశ శిక్షణ కార్యక్రమ స్నాతకోత్సవం శుక్రవారం జరిగింది. నవంబర్ 04, 2022న ప్రారంభమైన (18) నెలల కార్యక్రమం నేటితో ముగిసింది. మొత్తం 47 మంది శిక్షణాధికారులలో 42మంది గుజరాత్ రాష్ట్రానికి, 4 మంది జమ్ము అండ్ కాశ్మీర్ రాష్ట్రానికి, ఒకరు లడక్‌కు చెందినవారు. ఇందులో 11మంది మహిళా అధికారులున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుజరాత్ రాష్ట్ర అటవీ దళాల అధిపతి యు.డి.సింగ్ పాల్గొన్నారు. తెలంగాణ అటవీ దళాల అధిపతి ఆర్.ఎం.డోబ్రియాల్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి, ఎల్యూసింగ్ మేరు, తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ సంచాలకులు, ఎస్‌జెఆషాలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం కోర్సు డైరెక్టర్ వి.ఆంజనేయులు శిక్షణా కార్యక్రమం రిపోర్టును సమర్పించారు. పాసింగ్ ఔట్ పరేడ్‌ను తనిఖీ చేసిన అనంతరం జరిగిన స్నాతకోత్సవ సమావేశంలో శిక్షణార్థులకు ముఖ్య అతిథి, ధృవపత్రాలను ఆయా విషయాలలో ప్రతిభను కనబరిచిన వారికి పతకాలను, ప్రతిభా పత్రాలను ప్రదానం చేశారు. గుజరాత్‌కు చెందిన సురేశ్ కుమార్ దేశాయ్ బ్యాచ్



మొత్తంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి 7 బంగారు పతకాలను సాధించడంతో పాటు శిక్షణా కార్యక్రమంలో అత్యధిక మార్కులతో టాపర్‌గా నిలిచారు. రోనక్ కేవడియా 6 బంగారు, 3 వెండి పతకాలను సాధించి, బ్యాచ్‌లో అత్యధికంగా పతకాలను సాధించారు. పార్థ్‌కుమార్ భీమాని, జనక్‌రామ్ కకాడియా, మనీష్ కుమార్ పటేల్ ఒక్కొక్కరు రెండు చొప్పన పతకాలను, జిగ్నేశ్‌భాయ్ మేనియా, సుమన్ మీనా, మిలన్ సోలంకి, కథమ్ పటేల్, భార్గవ్ పిపాలియా ఒక్కొక్క బంగారు పతకాన్ని వివిధ సబ్జెక్టులు, విభాగాలలో పతకాలను పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులు జీవానికి ఆధారమైన జలానికి నెలవులని, మానవ కేంద్రీకృత అభివృద్ధి నుండి ప్రకృతి కేంద్రీకృత అభివృద్ధివైపు మారాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ ఏదో ఒకరంగంలో నైపుణ్యాలను సాధించాలని, సంస్థ కోసం పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత అటవీ అధికారులు ప్రదీప్, కిషన్, అటవీ అకాడమీ అదనపు సంచాలకులు ఎస్.రమేష్, అకాడమీ సంయుక్త సంచాలకులు బి.ప్రవీణ, ఉప సంచాలకులు సి.హెచ్. గంగారెడ్డి, వి.రామమోహన్, కె.శ్రీనివాస్, ఎస్ఎ నాగినీబాను, పి.వి.రామకృష్ణ, సహాయ సంచాలకులు ఎం.వంశీకృష్ణ, వై.సుభాస్‌చంద్రయాదవ్, ఎం.రామ్‌మోహన్, షేక్‌బాబా ఖాదర్‌వలీ, ఉపక్షేత్రాధికారి ఉమారాణి, జె.పద్మ, సెక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్, ఫిజికల్ ట్రైనర్స్ కొండల్‌రావు, అశోక్‌రెడ్డి, రఫీ ఉల్లా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 5న సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సైఫాబాద్, మే 3 ప్రభాతవార్త: ఈ నెల 5వ తేదీన తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వేడుకలు సికింద్రాబాద్‌లోని లయన్ లీడర్‌షిప్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ఎంపిక చేసిన కౌన్సిలింగ్ కేంద్రాలలో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 7 సంవత్సరాలుగా రెండున్నర లక్షల మంది విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించిన ఏకైక సంస్థ తమదేనని, ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా లక్ష మంది విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## వాటర్ పైప్‌లైన్ పనుల పరిశీలన



ఓం నగర్‌లో వాటర్ పైప్‌లైన్ బూస్టర్ పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ సిఎన్ రెడ్డి

యూసుఫ్‌గూడ, మే 3, ప్రభాతవార్త : వేసవిలో బస్తీల కాలనీలలోని ప్రజలకు ఎలాంటి మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన విధంగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని నేతాజి సుభాష్ చంద్రబోస్ నగర్, ఓం నగర్ బస్తీల మధ్యలో వాటర్ పైప్‌లైన్ బూస్టర్ పనులను ఆయన పరిశీలించారు. చేపట్టే పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో అడవయ్య, మన్సూర్, ఎక్బాల్, సింగారి శ్రీనువాస్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బార్కస్ సలాలలో ఎంఐఎం పాదయాత్ర

చార్మినార్, మే 3 ప్రభాతవార్త : ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ శుక్రవారం చాంద్రాయణగుట్టనియోజకవర్గం పరిధిలోని బార్కస్ సలాల బస్తీలలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ఎంఐఎం పార్టీని గెలిపించాలని ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ కోరారు. పాదయాత్రలో ఎంఐఎంకు చెందిన కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. కాగా గురువారం రాత్రి పాతబస్తీ మౌలాకాఛిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌ను రజాకార్ల నుంచి విముక్తి కలిగించాలని చెప్పిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పది సంవత్సరాలు పరిపాలించిన బిజెపి ప్రభుత్వం ఏమి చేసిందంటూ విమర్శించారు. హైదరాబాద్‌లోని ప్రజలు కలిసి మెలిసి జీవనాన్ని సాగిస్తున్నారని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని అసదుద్దీన్ ఓవైసీ తెలియచేశారు. ఎన్నికల పోలింగు సమీపిస్తుండటంతో పాతబస్తీలో ఎంఐఎం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నది.




పాతబస్తీలో జరిగిన సభలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ

## బీఆర్ఎస్‌లో చేరిక



వివిధ పార్టీ నేతలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మే 3, ప్రభాతవార్త: అందరి చూపు బీఆర్‌ఎస్ వైపే ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిని ముఠాగోపాల్ బీఆర్‌ఎస్ కండువలతో పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్‌ఎస్ అఖండ విజయం సాధించేందుకు కార్యకర్తలు నాయకులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నేత ముఠా జైసింహా, బీఆర్‌ఎస్ నేతలు మహ్మద్ అలీ, షరీఫుద్దీన్, రామారావు, బింగి నవీన్, రహీం, కళ్యాణ్, లోకేష్, శంకర్‌గౌడ్, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంలో ఫిల్మ్‌యాక్టింగ్ శిక్షణా తరగతులు

నాంపల్లి, మే 3 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రంగస్థల కళలశాఖ నిర్వహణలో ఈ వేసవి సెలవుల లో ఫిల్మ్ యాక్టింగ్‌లో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు. నటన పట్ల ఆసక్తిగల ఔత్సాహిక విద్యార్థులకు 30రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించి శిక్షణాంతరం సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో చేరాలనుకునే విద్యార్థులు పదవ తరగతి పాసై ఉండాలి. మే 10వ తారీఖు నుండి ప్రారంభింపబడే ఈ కోర్సు మొత్తానికి కలిసి 5వేల రూపాయల ఫీజును చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత డిడిని రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరిట చెల్లించాలని రిజిస్ట్రార్ తెలియజేశారు.

## 'నయవంచన' 10 సంవత్సరాల నిరంకుశ పాలన, 10 దారుణ మోసాలు' పుస్తకావిష్కరణ



చిక్కడపల్లి, మే 3 ప్రభాతవార్త: రాజ్యాంగేతర నియంతృత్వాన్ని ఓడించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన 'నయవంచన' 10 సంవత్సరాల నిరంకుశ పాలన, 10 దారుణ మోసాలు' పేరుతో రూపొందించిన పుస్తకావిషకరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం నియంతృత్వం రాదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి దేశ ప్రజలను మతం, ప్రాంతం అని విభజన తీసుకువచ్చిన వారి హక్కులను హరిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎస్వీకె ట్రస్ట్ ప్రతినిధి వినయకుమార్, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో వినూత్న రీతిలో ప్రచారం చేసిన ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్, మే 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డాక్టర్ వంశా తిలక్‌ను గెలిపించేందుకు కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ నాయకులు రొట్టెల సునీల్ మాదిగ, అజిత్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో 3వ వార్డులోని మాదిగ బస్తీల్లో గడపగడపకు తిరుగుతూ ఓటర్ల కాల్లు మొక్కుతూ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.

## ఎన్నికల పోస్టల్ బ్యాలెట్, స్ట్రాంగ్ రూమ్ కేంద్రాలను పరిశీలించిన ఉన్నతాధికారులు



కంటోన్మెంట్‌లో పోస్టల్ బ్యాలెట్ సెంటర్లను, ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికలు అధికారులు రోనాల్డ్ రోస్, మధుకర్ నాయక్, పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మే 3 ప్రభాతవార్త: లోక్ సభ, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ప్రారంభమైయ్యాయి. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్‌లను హైదరాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ డి.రోనాల్డ్ రోస్, నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ ఆర్.ఓ, సిఈఓ మధుకర్ నాయక్‌లు పర్యవేక్షించారు. 85 సంవత్సరాలు పూర్తైన వృద్ధులకు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు శనివారం నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆర్.ఓ.మధుకర్ నాయక్ తెలిపారు.

## వేతన సవరణలో కనీస వేతనం 35 వేలకు పెంచాలి

### 4వ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్

సైఫాబాద్, మే 3 ప్రభాతవార్త: వేతన సవరణలో 4వ తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ 4వ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధి బృందం రాష్ట్ర వేతన సవరణ సంఘంకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ తదితరులు వేతన సవరణ సంఘం ఛైర్మన్ ఎన్.శివశంకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జ్ఞానేశ్వర్, గంగాధర్ మాట్లాడుతూ పెరిగిన ధరలు, జీవన వ్యయం దృష్టిలో పెట్టుకుని 4వ తరగతి ఉద్యోగికి కనీస వేతనం 35 వేలకు పెంచేలా చూడాలని, 51 ఫిట్‌మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. పలు ప్రభుత్వం శాఖలలో 30 ఏళ్ళుగా పార్ట్ టైం, డైలీ వేజస్, ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్నప్పటికి తక్కువగా వేతనం చెల్లిస్తున్నారని, కనీస వేతనం 35 వేలు చెల్లించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా యూనిఫారం ఇవ్వడం లేదని, ఇప్పుడు 5 ఇంక్రిమెంట్లు మాత్రమే ఇస్తున్నారని వీటిని 7కు పెంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఖాదర్ బిన్ హుస్సేన్, పి.రాజేందర్, కృష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దాల నర్సింహ్మా



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పెద్దాల నర్సింహ్మా

కంటోన్మెంట్, మే 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ నేత పెద్దాల నర్సింహ్మాయాదవ్ శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి విష్ణుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దాలకు కాంగ్రెస్ కండువకప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మైనంపల్లి హన్మంతరావ్, కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్, ఇన్‌ఛార్జి మారబోయిన రఘునాథ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## జూపార్కులో విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ప్రారంభం



సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులు

చార్మినార్, మే 3 ప్రభాతవార్త : వేసవి కాలం సందర్భంగా విద్యార్థులు కోసం హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జులాజికల్ పార్కు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించింది. జూ పార్కు క్యూరేటర్ డాక్టర్. సునీల్ ఎస్ హీరావత్ శుక్రవారం జూపార్కులో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూన్ నెల 30వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ కొనసాగుతుంది. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు జంతువులు, పక్షులతో పాటు ఇతర జంతువులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఎ.నాగమణి, అసిస్టెంట్ క్యూరేటర్ లక్ష్మణ్, పిఆర్ఓ మహ్మద్ హనీఫ్‌తో పాటు పాల్గొన్నారు.

## మొగులయ్యను ఆర్థికంగా ఆదుకోవాలి

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా




ముషీరాబాద్, మే3, ప్రభాతవార్త: ప్రముఖ కిన్నెర వాయిద్య కళాకారుడు పద్మశ్రీ మొగులయ్యను తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్ల మెంట్ అధ్యక్షు లు పి. సాయిబాబా డిమాండ్ చేశారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పద్మశ్రీ మొగులయ్యకు నెలకు పదివేల రూపాయలు భత్యం కేటాయించి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నం చేసిందని, కానీ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మొగులయ్యకు ఒక్క రూపాయికూడా ఇవ్వకపోవటంతో ఆయన కుటుంబం రోడ్డున పడి, కూలీ చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొగులయ్య దీన స్థితి చూసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని కోరారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాలకు ప్రతీకగా నిలిచిన మొగులయ్య ఈ విధంగా రోడ్డున పడటం తెలంగాణ కళలకు అవమానకరమని, దీనిని టీడీపీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్టుదల, నిరంతర శ్రమే ఉన్నత శిఖరాలకు మార్గదర్శకం

### శివరాత్రి యాదగిరి

కుత్బుల్లాపూర్, మే 3 ప్రభాతవార్త : పట్టుదల, క్రమశిక్షణకు నిరంతర శ్రమ తోడైతే విజయాలు దానంతట అవే లభిస్తాయని ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చైతన్య విద్యానికేతన్ చైర్మెన్ శివరాత్రి యాదగిరి అన్నారు. గురువారం అకాడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సరీ నుండి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యుత్తక స్థాయి ప్రతిభకనబర్చిన విద్యార్థులు మానస, అవంతి, అన్నా, సునిధి, అఖిల, ఇ.హారి, చందన, కావేరి, కిరణ్‌కుమార్, సాయి శివశ్రావణ్, దుర్గామణి, కంఠశేఖర్‌లకు పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందించారు. అకాడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులు విద్యార్థుల్లో భవిషత్‌పై మరింత బాధ్యతను, ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రతివిద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనవర్చడం చైతన్య విద్యానికేతన్ పాఠశాల ప్రత్యేకతఅన్నారు.

## రెండవ పే రివిజన్ కమిషన్ కమిటి కమిషనర్ ఎన్.శివశంకర్‌తో వాణిజ్య పన్నులశాఖ ప్రతినిధులు



అఫ్జల్‌గంజ్, మే 3 ప్రభాతవార్త : తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ నాన్‌గజిటెడ్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెహ్మద్ రహమాత్‌అలీ, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాస్‌రావులు కలిసి తమ వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలతో కూడిన పత్రాలను రెండవ ఫే రివిజన్ కమీషన్ కమిటి కమీషనర్ ఎన్.శివశంకర్‌కు అందచేశారు.

## ప్రపంచంలో దేశాన్ని అగ్రభాగాన నిలపడమే మోడీ లక్ష్యం: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

అత్తాపూర్ మే 3, ప్రభాతవార్త: 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రభాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్‌లోని లక్ష్మీనగర్ పార్క్‌లో మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్రమోడీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోడీని మరోసారి ప్రధానినని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్రమోడీకి మాత్రమే వేయాలని కోరారు. రంజీత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్

### ఉప కులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి



హైదరాబాద్, మే 3 ప్రభాతవార్త : ద్రావిడ విశ్వవిద్యాలయానికి మొట్ట మొదటిసారిగా ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఫెడరేషన్ నుంచి ఐఎస్ఓ సర్టిఫికేషన్ (ఐఎస్ఓ-9001-2015, 14001:2015 మరియు ఐఎస్ఓ 50001:2018) పొందినట్టు వర్సిటి ఉప కులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలిపారు. ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ నేషనల్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎసి) ద్వారా మూల్యాంకనం, అక్రిడిటేషన్ ప్రక్రియలో కీలకమైన పరిణామమని తెలిపారు. విశ్వవిద్యాయంలోని సౌకర్యాలు నాణ్యమైన విద్యా సేవలను అందించడంలో, నాణ్యమైన పర్యావరణ నిర్వహణ వ్యవస్థలను నిర్వహించడంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ ద్వారా సూచిస్తున్నదని చెప్పారు. ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో విద్య నాణ్యతా బోధనా, బోధనేతర సిబ్బందికి మౌలిక సదుపాయలు నమోదు, గ్రాడ్యు యేషన్ రేట్లతో సహ విశ్వవిద్యాలయంలోని వివిధ అంశాల సమగ్ర ఆడిట్ ఉంటుంద న్నారు. గత రెండు నెలల అడిటింగ్ ఏజెన్సీ కెవిక్యూఎ సర్టిఫికేషన్ సర్వీసెస్, నోయిడా విశ్వవిద్యాలయం యొక్క క్లెయిములు, పత్రా లను ధృవీకరించడానికి ఒక ఆడిట్‌ను నిర్వహించిందన్నారు. వర్సిటికి న్యాక్ అక్రిడి టేషన్ సాధించడంలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వర్సిటికి రెండోవసారి న్యాక్ అక్రిడిటేషన్ దరఖాస్తుకు కొన్ని వారాల గడువు మాత్రమే ఉందని, ఐఎస్ఓ సర్టిఫికేషన్ గ్రేడ్‌ను మెరుగు పరచడం లో వర్సిటికి సహాయం చేస్తుందన్నారు. ఈ ధృవీకరణఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, న్యాక్ అక్రిడిటేషన్ కోసం సమర్పించబడిన డేటాకు విశ్వసనీయతకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకె వేణుగోపాల్, ఐక్యూఎసి డైరెక్టర్ ఆచారర్య కే.శ్యామల, డాక్టర్ ఎంఎస్ దుర్గా ప్రవీణ్, పిఆర్ఓ పాల్గొన్నారు.

# మెదక్ డిపోనా మజాకా...

## - ఆర్డీనరికి 18 స్టేజిలు..ఎక్స్‌ప్రెస్‌కు 19 స్టేజీలు..!!

## - నిలువు దోపిడీకి అడ్డే లేదా..? అడిగే నాథుడే కరువా..


మెదక్, బొడ్మట్‌పల్లి రూట్లో నడువుతున్న ఎక్స్‌ప్రెస్ బస్

**టేక్మాల్, మే,3 ప్రభాతవార్త:** ప్రజా సౌకర్యార్థం ప్రభుత్వం తెలంగాణ ఆర్టీసీ బస్సులను నడుపుతోంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాస్తా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లోనరాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం చేసేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామిని అమలు పరిచింది. దీంతో మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు. ప్రజలకు వేసులుబాటు అయిందని అనుకుంటున్నారు. ఈ క్రమంలో సరికొత్త దోపిడికి మెదక్ డిపో అధికారులు శ్రీకారం చూట్టారు. అధికారులు ప్రజల నుండి నిలువు దోపిడి చేసే ఆలోచనతో గత మూడు రోజులుగా మెదక్ నుండి బొడ్మట్‌పల్లి వరకు నూతనంగా ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతొందనడంలో సందేహం లేదు. జిల్లా కేంద్రానికి పెద్దశంకరంపేట, అల్లాదుర్గం,టేక్మాల్,పాపన్నపేట మండలాల ప్రజలే కాకుండా చర్చి సందర్శనకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఈ రూట్లోనప్రతి నిత్యం అర్డీనరి పల్లేవెలుగు 4 బస్సులను రోజంతా 24 ట్రీప్పులుగా తిప్పుతున్నారు. పల్లేవెలుగు అర్డీనరి బస్సుకు 18 స్టేజిలు ఉండగా నూతనంగా ప్రారంభించిన ఎక్స్‌ప్రెస్‌కు స్టేజిలను తగ్గించాల్సింది పోయి 19 స్టేజీలు పెట్టి అధనంగా బస్సు చార్జిలను వసూల్ చేస్తున్నారు. బొడ్మట్‌పల్లి నుండి టేక్మాల్ వరకు ఏ స్టేజీలో వరకు ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణం చేసిన 30 రూపాయలు, అదే అర్టీనరి బస్సులో వెళ్లితే 20 రూపాయలు బస్సు టీకేట్ తీసుకుంటున్నారు. ఇదేంటీ సార్ ఇలా ఎక్స్‌ప్రెస్ అంటున్నారు. ప్రతి స్టేజిలో అపుతున్నారు అని ప్రయాణికులు అడిగితే ఇది ఇలాగే ఉంటది ఎక్స్‌ప్రెస్ అంటూ సమాధానం చెబుతున్నరంటు ప్రయాణికులు అవేధన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రయాణికులను పట్ట పగలు నిలువు దోపిడికి గురౌతున్న ఎవరు పట్టించుకునే పాపన పోవడం లేదని ప్రయాణికులు వాపొతున్నారు. ఈ అర్టీసి అధికారులను అడిగే నాథుడే కరువా సారూ.. అంటూ ప్రయాణికులు గొల్లుమంటున్నారు. ఉచిత ప్రయాణం అంటూ కొత్త రకం దొపిడికి చేస్తున్నారంటూ ప్రయాణికులు మండి పడుతున్నారు. ఇక ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం..

### హోం ఓటింగ్‌ను నిర్వహించిన అధికారులు

**వర్గల్, మే 3 (ప్రభాతవార్త):** మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వర్గల్ మండలంలో ఎన్నికల అధికారులు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 11 గ్రామాల్లో హోం ఓటింగ్ నిర్వహించి ఓటు వేయలేని స్థితిలో ఉన్న 29 మందితో ఓటు హక్కును సద్వినియోగం చేయించినట్లు తహసీల్దార్ బాల్‌రాజు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్ చంద్రమౌళి, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


గౌరారంలో 106 సంవత్సరాల వృద్ధురాలితో ఓటు వేయిస్తున్న అధికారులు

# బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక

**జగదేవ్‌పూర్, మే 3 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకులు బింగి భాస్కర్, మాజీ సర్పంచ్ నిమ్మ రాంరెడ్డిలు గ్రామ మాజీ వార్డు మెంబర్లతో కలిసి శుక్రవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఐలయ్య, కొత్తపేట బిజెపి నాయకుడు కస్తూరి దేవేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ల సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్రమోడితోనే సాధ్యమని, దేశంలో ఏ నాయకులు చేయని రామ మందిర నిర్మాణాన్ని బిజెపి ప్రభుత్వం చేసిందని అన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నరేంద్రమోడిదే అని, బిజెపి చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. బిజెపిలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మెట్టు లక్ష్మణ్, బాల్‌చంద్రం, నర్సోల్ల కనకయ్య, చేవెళ్ల భాస్కర్, పర్వతాలు, ఐలయ్య, బిక్కనూరి ఐలయ్య, రాములు, ఎండి.ఉమర్, ఉన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**వెల్దుర్తి, మే 3 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ హల్దీ వాగు శివారు నుండి గురువారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో సంఘటనా స్థలానికి వెళ్లి మూడు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. ట్రాక్టర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలిం చడం జరిగిందన్నారు. చిన్నశంకరంపేట మండలం దరిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, కృష్ణ, శివకుమార్ ట్రక్టర్లను ఉప్పులింగాపూర్ శివారులోని హల్దీ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, వీరికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులులేవని, వీరిపై కఠిన ్ర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని, యజమానులపై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సరళిని పరిశీలన

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్


పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే3 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సరళిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సరళిని, ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, ఓటు వేయానికి వచ్చే ప్రతి ఓటరుకు గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు. ఫారం 13ఎ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోస్టల్ బ్యాలెట్‌ల నిర్వహణ గురించి రాజకీయ పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఇతర నియోజకవర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నవారు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మెదక్ ఆర్డీవో కార్యాలయాల్లో తమ ఓటు హక్కును వినియయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంసీసీ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ నివేదికలు వెంటనే సమర్పించాలి...**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతి రోజు సకాలంలో సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని మీడియం సందీప్, ఎంసీసీ మీడియా సెంటర్‌ను, నోడల్ ఆఫీసర్ రామచంద్రరాజుతో కలిసి పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రంలో జీపీఎస్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సీ విజిల్, ఎంసీఎంసీ సోషల్ మీడియా విభాగాల పనితీరును ఈ సందర్భంగా ఈడీ ఎం. సందీప్, నోడల్ ఆఫీసర్ రామచంద్రరాజులు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్‌కు వివరించారు.

ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పనితీరు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చచేశారు.

# జనంలోనే ఉంటా...జనం కోసం పనిచేస్తా

## -కార్యకర్తలతో మంత్రి దామోదర్ రాజనర్సింహా

**అల్లాదుర్గం, మే 3, ప్రభాతవార్త:**

జనంలోనే ఉంటూ జనం కోసమే పని చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేం, సైన్స్ అండ్ టెక్నాలజీ శామామాత్యులు సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ కుటుంబ పాలనకు చమరగీతం పాడిన కాంగ్రెష్ శ్రేణులు అదే ఉత్సహంతో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెష్ ప్రభుత్వం తాను చేసిన హామీలను 4 నెలల్లోనే


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

5 గ్యారంటీలను అమలు చేసందని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 5 గ్యారంటీలను అమలు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపడతామన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన అవశ్యకత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. అందోల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వం ఏర్పడిన 4 మాసాల్లోనే 5వందల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రతి మండల కేంద్రంలో కేజీబీవి పాఠశాలలో గురుకులాలు, పాలిటెక్నిక్ కళాశాలలో జేఎన్టీయూ లాంటి యూనివర్సిటీ నాణ్యమైన విద్య కేంద్రాలను నెలకొల్పామన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, తోట లక్ష్మీకాంతరావు, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేశ్ కుమార్ శెట్కార్, మాజీ శాసన సభ్యులు రవీందర్‌రెడ్డి, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నిమ్మ రమేష్, ఆయా మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో పోస్టులు పెడితే

## -ఐటి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం : సీపీ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. శుక్రవారం అమె మాట్లాడుతూ ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫోటోలో మార్ఫింగ్ చేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ పోస్టులు పెట్టవొద్దని అలా పెట్టిన వ్యక్తులపై ఐటి చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యంతకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై కేసులు తప్పవన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ప్రజలు నమ్మవొద్దన్నారు. సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేసిన షేర్ చేసినా వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీసు కమిషనర్ కంట్రోల్ రూం వాట్సాప్ నంబరు 8712667100 సమాచారం అందించాలన్నారు. యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడి భవిష్యత్ నాశనం చేసుకొవద్దన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కావాలన్నా పోలీసు స్టేషన్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యువత నడుచుకోవాలన్నారు.

# ఎన్నికలు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్


హాజరైన పీవోలు, ఏపీవోలు, పోలింగ్ సిబ్బంది

**సంగారెడ్డి బ్యూరో, మే3 ప్రభాతవార్త:**

ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని పీవో, ఏపీవో, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ సారి జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పోలింగ్ అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ డే సందర్భంగా పీవోలు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలపై క్లుప్తంగా వివరించారు. పీవో బుక్‌లో పొందుపరిచిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించాల్సిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటల లోపు పూర్తి చేయాలన్నారు. పీవోలు ఎలాంటి పొరపాట్లు చేయరాదని, డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవీఎంలు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తరువాత సాయంత్రంగా కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పీవోలదే అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, ఓటరు బూత్ దగ్గర బీఎల్‌వో సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటర్ స్లిప్పు ఐడీ కాదని, ఎన్నికల కమిషన్ గుర్తించిన గుర్తింపు కార్డులను తీసుకొని రావాలని, పోలింగ్ బూత్‌ల వద్ద టాయిలెట్లు, త్రాగు నీరు, లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అంధులు ఓటు వేసే సందర్భంగా 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులని, సహాయకులుగా వచ్చిన వారికి రైట్ హ్యాండ్ నెక్స్ట్ ఫింగర్‌కు సిరా చుక్క వేయాలని, పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరుగా ఫారం–12డి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క ఎలక్షన్‌ను నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పీవోలు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంగా నిర్వహించాలన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత తమ హక్కుల సాధనకై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

## -ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్


ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మే 3, ప్రభాతవార్త:**

ఛాందస విధానాలను వ్యతిరేకిస్తూ..ఉపాధి హక్కుల సాధనకు నేటి యువత పోరాటాలు నిర్వహిస్తునే పాలకులను ప్రశ్నించే తత్వాన్ని అవలర్చుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ యువతకు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భనంలో ఏఐవైఎఫ్ 65వ అవిర్భా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జెండాను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం మోడీ, అర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నారని అరోపించారు. దేశ గతిని మార్చే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మోడి పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశంలో నిరుద్యోగాన్ని పెంచుతున్న మోడీ సర్కారుకు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి సుధాకర్, జిల్లా నాయకులు ప్రవీణ్,విశ్వష్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### చెక్‌పోస్టును పరిశీలించిన ఎన్నికల పోలీస్ అబ్జర్వర్


బార్డర్ చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్‌సింగ్

**జగదేవ్‌పూర్, మే 3 (ప్రభాతవార్త):**

మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బార్డర్ చెక్‌పోస్టును మెదక్ పార్లమెంట్ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టులో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణం గా తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీ చేసే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చిలైట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైనా ప్రజల దృష్టికి వస్తే తమకు ఫిర్యాదు చేయవచ్చని, సోషల్ మీడియా లేదా మరే ఇతర సామాజిక మాధ్య మాలలో అయినా ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్ర మోహన్, పంచాయతీరాజ్ ఏఈ దేవయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిద్రావస్థలో మైనింగ్ అధికారులు.. యథేచ్ఛగా కంకర క్రషర్‌లో అక్రమాలు

## -హత్నూర కంకర క్రషర్‌లో అక్రమాలను పట్టించుకోని మైనింగ్ అధికారులు


హత్నూర కంకర క్రషర్‌లో చేపట్టిన తవ్వకాల

**హత్నూర మే 3,ప్రభాతవార్త:**

హత్నూరలోని కంకర క్రషర్‌లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో మైనింగ్ అధికారులు విఫలమయ్యారని పలువురు హత్నూర గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ప్రభత్వ నిభంధనలు అతిక్రమిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిభంధనలు ఆమలు చేయాల్సిన యాజమాన్యం,అవేవి పట్టించుకోక పోయినా,అవినీతిలో కూరుకుపోయిన మైనింగ్ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తుండటంతో కంకర క్రషర్ యాజమాన్యం అడిందే అటా,పాడిందే పాటగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న వ్యవహారం మైనింగ్ అధికారుల అవినీతికి,నిర్లక్ష్యానికి పరాకష్టగా నిలచాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంకర క్రషర్‌కు ప్రభుత్వం కెటాయించిన భూమీకి అదనంగా తవ్వకాలు, సాగిస్తున్నారని, బ్లాస్టింగ్‌లో నిబంధనలు పాటించకపోవడంవల్ల, కుంటలు ధ్వంసం అవుతూన్నాయని,ఇండ్లకు పగుళ్ళు వస్తూన్నాయని,శబ్దకాలుష్యం అదికమయిందని గురువారం హత్నూర గ్రామస్థులు స్థానిక తహసిల్దార్‌కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఐదు ఎకరాలు కెటాయిస్తే, 25 ఎకరాలలో తవ్వకాలలు చేపట్టారని వారు పిర్యాదులో పేర్కొన్నారు.ఇక్కడ జరుగుతున్న అక్రమాల గురించి గతంలో మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు ఆరోపించారు.నిభంధనలు అతిక్రమిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి పెద్దఎత్తున గండి కొడుతున్న కంకర క్రషర్‌పై విచారణ జరిపి, ప్రభుత్వంకు జరిగిన నష్టంను రికవరి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తూన్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్ హత్నూర కంకర క్రషర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.హత్నూర కంకక క్రషర్‌లో జరుగుతున్న అక్రమాల గురించి గత రెండు నెలల క్రితం ప్రజావాణిలో పిర్యాదు చేసిన అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోలేదని,తన పిర్యాదు ఎక్కడ మాయం చేశారోనని ఆమ్ ఆద్మీపార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్ ఆరోపించారు.ఇది మైనింగ్ అధికారుల పనితీరుకు నిదర్శనమని అన్నారు.

# సేవా కార్యక్రమాలకు నిలయం సిద్దిపేట

## -మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

దేశంలోనే గర్వించ దగ్గ సేవలు అందిస్తున్న సంస్థ కేదారినాథ్ అన్నదాన సేవా సమితి అని ఇందులో సభ్యుడిగా ఉండి సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. కేదారినాథ్ యాత్రికుల కోసం సరుకులు తీసుకెళ్తున్న లారీని శుక్రవారం సిద్దిపేటలో జెండా ఊపి ప్రారంభి ంచి మాట్లాడారు. కేదారినాథ్‌కు వచ్చిన యాత్రికులకు కులమతలకు అతీతంగా అన్నప్రసాద వితరణ చేస్తున్న సమితి సేవకులు, సభ్యులు, అంత సాహసోపేతమైన యాత్రలో అన్న ప్రసాదం అందించడం చాలా గొప్ప విషయమన్నారు. దక్షిణ భారత దేశం నుంచి వెళ్లి వారికి మన అహారం దొరకక చాలా ఇబ్బంది పడుతూ కేదారినాథ్ సోన్ ప్రయగ్ చేరుకోగానే తెలుగు అక్షరాలతో కనబడ్డ లంగర్ చూసి అనందంతో పొంగిపోచి అనంద బాష్పాలతో అహారాన్ని స్వీకరిస్తారని తెలిపారు. సేవా కార్యక్రమాలకు నిలయం సిద్దిపేట అన్నారు. కేదారినాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చీకోటి మధుసూదన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, కేదారినాథ్ సేవా సమితి ప్రతినిధులు రత్నాకర్,గోపిశెట్టి శరభయ్య, మాంకాల నవీన్‌కుమార్, కాచం కాశీనాథ్, గంజి రాములు, నందిని శ్రీనివాస్, చీకోటి చంద్రశేఖర్, జిల్లా శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాస్, ప్రభాకర్, బుచ్చయ్య, రాజేంద్రప్రసాద్,వెంకటేశం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


సరుకులు తీసుకెళ్తున్న లారీని జెండా ఊపి ప్రారంభిస్తున్న హరీష్‌రావు

### తల్లిని చంపిన కొడుకు అరెస్ట్

**మర్కుక్, మే 3 (ప్రభాతవార్త):**

తల్లిని చంపిన కొడుకును శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, మర్కుక్ ఎస్ఐ మధుకర్‌రెడ్డిలు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిన నర్సింలు తల్లి పెద్దబోయిన భారతమ్మ, అతని భార్య శిరీషలు గతనెల 27వ తేదీన రాత్రి 9.30 గంటల సమయంలో కుటుంబ సమస్యల విషయంలో మాట మాట అనుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటికి చేరుకున్న నర్సింలు తన తల్లిని ఇష్టంవచ్చినట్లు బూతులు తిడుతూ చేయిపట్టి లాగి గట్టిగా తోసివేయడంతో పక్కనే ఉన్న బండ రాయికి తల తగలడంతో తీవ్ర రక్తగాయమైంది. దీంతో అదేరోజు రాత్రి ఆమెను చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 29వ తేదీన మృతిచెందింది. విషయం తెలుసుకున్న మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి నర్సింలును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు.


నిందితుని వివరాలు తెలుపుతున్న ఎస్ఐ మధుకర్‌రెడ్డి